మద్యనిషేధానికి గుండెమండిన ఒక సగటుమనిషి స్వగతం!

# నిషిద్ధాక్షరాలు

వారణాసి రామకృష్ణ కథ

ఆఫీసునుండి వస్తున్న నేను - కాలనీ కూడలిలో కాపుకాసిన నలుగురు మందు బాబుల్ని చూసి గతుక్కుమన్నాను. ఎప్పుడూ ఇదో తద్దినం. వెనుకపడి వేధించి అడుక్కుంటారు. రెండో మూడో మొహాన కొడితేగానీ వదలరు. ''షారూ!!'' దండం పెడుతూ మీదికొచ్చాడు ఒకడు. ''ఇదేంటయ్యా బాబూ! డబ్బుల్లేవీరోజు పోండి!'' కాస్త విసుగ్గానే కసిరాను.

''డబ్బు కాదు షారూ'' అంటూ మరోవైపునుండి ఇద్దరు చుట్టుముట్టేసరికి ఆశ్చర్యపోతూ ఆలోచనల్లో పడ్డాను. డబ్బుకోసం కాకపోతే ఇంకెందుకబ్బా? క్షణంలోనే ఎన్నో ఆలోచనలు... కొంపదీసి కొడతారు కామోసు. అసలే మద్యపాన నిషేధం రోజులు. అదేదో సామెత... కల్లుతాగిన కోతులు - ఇంతకుముందులా రకరకాల బ్రాండ్లు దొరకడంలేదని అసలే కసెక్కిపోయి వున్నారీ జనం.

''ఇదిగో మందుబాబులూ! దయచేసి నన్నొదిలిపెట్టండి! అసలే నెలాఖరు రోజులు. నా దగ్గరేం లేదు!'' అర్థింపు ధోరణిలో చెప్పేసి తప్పుకోబోయాను.

వెనుకనుండి ఒకడు బలంగా లాగి, కాస్త విసుగ్గా మొహంపెట్టి చూస్తూ -

''డబ్బులు అర్సుకోవట్లే సారూ! అని చెప్పినా వుర్కుతున్నారేంది? మేం తాగేసి లొల్లి సేస్తామనా? అబ్బే - అసలు మేం తాగందే! సర్కారోడు తాగొద్దురా ఎదవా అన్నాడు. మద్దిపానం నిసేదించాంరా .. మీ బత్కులు బాగుపడాల అన్నాడు. గంతేషారూ... మేమూ



మారిపోయినం...'' అంటూ పూర్తిగా నా మీదకి వారఁబోతే వొడుపుగా తప్పుకున్నాను. వెంటనే మరోడు అందుకుని ''ఇంతకీ షంగతేందంటే షారూ ఈ సుభసందర్భాన్ని మా సారా మంతిరిగార్కి మనసారా జైకొట్టనికిగానూ సభ ఏర్పాటు జేసినాం. రేపు సాయంతర మన కాల్నీ పక్క స్కూలు గ్రౌండు కాడే మీటింగు. తవరు తప్పక రావాల!'' అన్నాడు పెద్ద లీడర్‌లా

పోజుపెట్టి.

''అలాగే అలాగే'' అంటూ ఆనందంగా పోబోయాను.

''అదేంటి షారూ! అట్లా వుర్కు మీదెల్లిపోతుంండ్రు. వో పది చందా కొట్టించి పో షారూ!'' అంటూ వాడు తూలి నామీదే పడ్డాడు. కల్లు వాసనకి ముక్కుపుటాలు పగిలిపోయాయి.

''ఛీఛీ కాస్త దూరం జరుగు. అయినా తాగుడు మానేసినారుకదా! ఇంకా డబ్బులెందుకయ్యాయ మీకు? ఇవ్వనుపొండి!'' గట్టిగానే అరిచాను.

''యేంది షారూ పాగల్ లెక్క మాట్లాడతారు. తాగనీకి పైసలిమ్మంటున్నామా ఏంది?''

''మరి ఇంక దేనికయ్యా? నా దగ్గర లేవు. నన్ను పోనీయండి!''

''గేమిట్కిసార్. గట్ల పరేషాన్ అయిపోతుంండ్రు! పాపం మా రంగన్న నిసేదం వార్త వినంగానే గట్ల పడిపోయిండుగదా. మరి ఆన్ని దవఖానకి గిట్ల తీస్కురానికి పైసలు గావొద్దు. జర కొట్టించు షారూ''.

వదిలేలా లేరు. ఇక తప్పదనుకుని ఓ మూడు రూపాయలు మొహంమీద విసిరేసి జారుకున్నాను. వెనుకనుంచి రేపు సాయంత్రం మీటింగ్‌కి వచ్చి తీరాల్సిందేనంటూ గట్టిగా అరిచి కేకలు పెడుతున్నారు.

సరే - తప్పదుకదానని మీటింగ్‌కెళ్లాను. అదేం చిత్రమో పాపం మినిస్టర్లు టైంకి రారని అందరూ తిడతారుకానీ నే వెళ్లేసరికల్లా మినిస్టరుగారు టంచనుగా టైమ్‌కి వచ్చేసి నిషేధం గురించి, అందువల్ల పేదవాళ్లకి కలిగే ప్రయోజనాలగురించి, సాంఘిక సంక్షేమం గురించి, సామాజిక అభివృద్ధి గురించి లెక్చర్ వాయించి పారేస్తున్నాడు. నన్ను చూడగానే మందుబాబుల గుంపు నాకెదురేగి ''రండిషారూ!'' అంటూ మీదపడగానే ఉలిక్కిపడ్డాను. అందరూ బాగా తాగేసి వున్నారు. జరుగుతున్నదేమో మద్యపాన నిషేధ సందర్భంగా నిషేధ మంత్రిగారిని అభినందించేందుకుగానూ ఏర్పాటుచేసిన సభ. కానీ అక్కడ చేరిన జనాలంతా ఫుల్లుగా మందు కొట్టేసి ఈలలు కేకలు వేస్తూ నిషేధానికి మద్దతుగా నినాదాలిస్తూ (నిషాలోనే) నిషేధమంత్రిమీద పడి (మత్తులోనే) కౌగిలించుకుని మరీ అభినందిస్తూ - అంతా విచిత్రంగా వుంది వాతావరణం.

మీటింగ్ ముగిసేసరికి చీకటిపడింది. వస్తుండగా దారిలో నాలుగురోడ్ల కూడలిలో మా కాలనీ రిక్షాపుల్లర్ రంగన్న నిలబడి వున్నాడు. కళ్లు ఎరుపెక్కి వున్నాయి. చేతిలో సీసా, పక్కగా ఓ మూల రిక్షా, కాస్త వంగి నిలబడి నన్ను సూటిగా చూస్తున్నాడు. అదేదో సిన్మాలో పి.ఎల్.నారాయణ పోజెట్టి నిలబడ్డట్టు అచ్చు అలానే నిలబడి ''షారూ!'' గట్టిగా అరిచాడు.

''ఏం రంగన్నా! బావున్నావా?'' ఏదో ఒకటి అనకపోతే బావుండదుగదా అని అన్నాను.

''ఆ... ఏం బాగులే షారూ? ఇంతకీ మీటింగ్‌కి పోయినావా?'' కోపంగా అడిగాడు.

''అక్కడ్నుంచేగా వస్తున్నది. మీ మీటింగ్ బ్రహ్మాండంగా వుందయ్యా!'' నవ్వుతూ అన్నాను.

''మీటింగ్‌లో జైకొట్టినవా షారూ?'' రౌద్రంగా అడిగాడు.

''ఓ! కొట్టకేం రంగన్నా మీ క్షేమంకోరి మీ కోసం మద్యపానాన్ని నిషేధించిన ప్రభుత్వాన్ని

మనసారా అభినందించా! మీ ప్రియతమ నిషేధ శాఖామంత్రిగారికి మీ వంతుగా మీరంతా పూలదండల్తో, పొగడ్తలతో ముంచెత్తుతుంటే ఆనందంగా ఒళ్లు పులకరించి జైకొట్టా'' ఉత్సాహంగా చెప్పేను.

''తూ! ఎందుకు షారూ! మనసు చంపుకొంటారు'' ఒక్కసారిగా వాడి విసురుకి వులిక్కిపడ్డాను.

''అబ్బే లేదు రంగన్నా! నిజంగానే మనస్ఫూర్తిగా చెబుతున్నా - మంచి జరిగితే మనిషికి సంతోషం కలగదా! ఆ సంతోషంలో జైకొట్టడమూ జరగదా చెప్పు?''

''గదే అంటున్నా షారూ! అసలు నువ్వు మీటింగ్‌కు ఎందుకు పోయినవ్?'' గద్దించాడు.

''అదేంటయ్యా! మీటింగ్‌కి రాకపోతే ముక్కొలిరగతంతాం అన్న లెవెల్‌లో మీరేగా అరిచి చెప్పింది'' బేలగా అన్నాను.

''పవర్లో ఉన్నోడు, షివర్లో వున్నోడు సవాలచ్చ చెబుతారు షారు! అన్నీ ఇనడమేనా?''

వాడు కొట్టిన డైలాగ్‌కి దిమ్మదిరిగిపోయింది నాకు. ''అదేంటయ్యా?''

''అవును షారూ! మంచి జరిగింది... జరిగింది అని అందరూ సంకలు కొడుతూ రంకెలేస్తున్నారే ఆ మంచి ఏంటి సారూ? అది ఎవర్కి మంచి షారూ?''

''ఎవరికో ఏంటి రంగన్నా! మీలాంటి పేదోళ్లకే కదా మద్యపాన నిషేధం మూలాన జరిగే మంచంతా!''

''సాల్లే ఇక ఊరుకో షారూ? నేనేం సదువుకోనోడ్ని కాను కాను. యే నౌకరి దొరకక రిక్షా లాగుతున్నా! అయినా నాకు తెల్వక అడుగుతున్నా అనుకోండ్రి కానీ - మాలాటి బీదా బిక్కి ఎందుకని తాగుతారు షారూ - రోజూ పొద్దున్నుంచి రాత్తిరిదాకా మీలాంటి మారాజులు మా శక్తిని, మా సంపదని దగాచేసి, దోపిడిచేసి దోచుకునిపోతే పోనీలెమ్మని మిమ్మల్నంతా క్షమించడానికిగానూ నిషాలో మునిగిపోనికి మందు కొడతాం షారూ!''



## దేశభక్తి

గ్రీస్, పర్షియాల మధ్య యుద్ధం జరుగుతున్న రోజులవి. ఒక అంటువ్యాధి ప్రబలి తన సైన్యాన్ని, దేశాన్ని కబళించడంతో భయపడి పర్షియన్ చక్రవర్తి అర్టాసెరెక్స్ ఒక వంద బళ్లలో ముత్యాలు, రత్నాలు, వజ్రాల్ని గ్రీకు వైద్యుడైన హిపోక్రేట్స్‌దగ్గరకి పంపి ఎలాగైనాసరే ఆ వ్యాధిబారినుండి కాపాడే మందు తన దేశానికి పంపమన్నాడు. దేశభక్తుడైన ఆ వైద్యుడు తన శత్రుదేశానికి సహాయం చేయడానికి ఒప్పుకోలేదు.

- అచ్యుతుని రాజ్యశ్రీ

వ్యభిచారాలు, బల్లచాటు లంచాలు, చందాలు దండుకునే రౌడీగాళ్లు, దొంగ ఓట్లు, కుహనా నాయకులు అత్యాచారాలు, రేసులు, కట్నం సావులు - ఇయన్నీ వుంటాయి! వాటి గురించి ఆలోచించండి. ఈటన్నిని నిశేదించండి! మీరేదో పేపర్లో నౌకరీ సేస్తారని తెల్సి ఇయన్నీ ఇంత వివరంగా సెప్తున్నా షారూ! పెద్దలు, మేధావులు అందరూ కల్సి కూచుని యీటిని నిషిద్దప్పురాలుగా సెయ్యండి!'' జనంలోంచి కేకలు ఈలలు.

''ఈటన్నిటినీ నిశేదించిన రోజున, ఇయన్నీ మన దేశంలో లేనిరోజున ఛిదవ మద్యం ఎవుడు తాగేది? ఎవుడిక్కావాలి షారూ నిషా ఎక్కించి మనసు చంపేసి పేగుల్ని తెగ్గొట్టి మనిసి ఆరోగ్యం సెడగొట్టి సివర్కి పానాలు తీసేసే ఈ మహమ్మారిని ఎవుడు షారూ కోరుకునేది? కోరి కొనుక్కునేది??

రాయండీ... మీ పేపర్లో ఈ పేదోల్ల గుండెల్లో ఈ అనుమానాలన్నీ వున్నాయనీ వాల్ల పేగులు కల్తీ కల్లు కోసరమో సారా నీల్లకోసరమో కాదు ఈ పెశ్నలకి సమాధానాలు దొరక్క మంటలా మండుతూ, కాల్తూ - కడుపుకోత పెడ్తున్నాయని రాయండి షారూ! నిసేదం వచ్చేక దొంగ సారా బ్రాందీ యాపారస్తులు బడా నాయికులు ఎంత బాగుపడ్తారో సూడండి! ఆల్లు పట్టుపడితే బహిరంగంగా వురితీసే దమ్ములు పెజా పెబుత్వాలకుంటాయా షారూ?...''

ఆవేశంతో రొప్పుతూనే తీవ్రంగా అరుస్తూనే క్రిందపడిపోయాడు రంగన్న.

చుట్టూ జనం మూగారు. గోల! అరుపులు! నా గుండెల్లో మాత్రం సందేహాలు! శేష ప్రశ్నలు! వీటికి సమాధానం ఏమిటి? మానవ నాగరికతా క్రమంలో మహమ్మారిలన్నీ నిషేధమవుతాయా? కాలం వీటిని పరిష్కరిస్తుందా? కలకలం వినిపించి పక్కకి చూశాను. రంగన్న తాలూకు చేతి సంచీ చెల్లా చెదురయి యూనివర్శిటీ డిగ్రీ సర్టిఫికెట్ గాలికి ఎగిరి విసురుగా నా మొహంమీద పడింది.

''ముసిల్నాయాలు చచ్చిపోయాడు'' గట్టిగా అరిచారెవరో! ఆ అరుపుకి ఉలిక్కిపడ్డాను. చచ్చింది మాత్రం రంగన్న కానే కాదని మనసు ఘోషిస్తోంది!

★

